


ఎల్లారెడ్డిలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన ఎమ్మెల్యే జాజాల సురేందర్, వేదికపై ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, మాజీ మంత్రి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే జనార్దన్



సభకు హాజరైన ప్రజలను చూసి.. విజయకేతనం చూపిస్తున్న సీఎం కేసీఆర్

# అధినేతకు నీరాజనం

## ఎల్లారెడ్డిలో ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

- ఆలోచింపజేసిన సీఎం కేసీఆర్ ప్రసంగం
- జై కేసీఆర్.. జయహో బీఆర్ఎస్ నినాదాలతో మార్మోగిన సభా ప్రాంగణం
- జనసంద్రమైన మైదానం
- గులాబీబాస్‌కు జైకొట్టిన ఎల్లారెడ్డి జనం

**ఎల్లారెడ్డి** పట్టణంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జనం అశేషంగా తరలివచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు కదిలివచ్చారు. మైదానం మొత్తం జనంతో నిండిపోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ సభా ప్రాంగణం చుట్టూ చక్కర్లు కొట్టడంతో సభకు హాజరైన జనమంతా లేచి జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు. అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను ఆద్యంతం ఆకట్టుకున్నది. సమైక్య పాలనలో ప్రజలు పడిన గోస, స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో తీరిన ఇబ్బందులు, సంక్షేమ పథకాలపై వివరించగా జనం ఆసక్తిగా విన్నారు. ఎల్లారెడ్డిని మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనదేనంటూ ప్రకటించడంపై చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఎల్లారెడ్డి అభ్యర్థి జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని సీఎం కేసీఆర్ కోరగా.. అందుకు స్పందించిన జనం... జై కేసీఆర్ అంటూ నినదించారు.



ఎమ్మెల్యే జాజాలతో డ్యాన్స్ చేయిస్తున్న గాయకుడు ఏపూరి సోమన్న



సభకు తరలివస్తున్న జనం



జయహో జననేత.. చేతులెత్తి నమస్కరిస్తున్న జనం



ఎల్లారెడ్డి సభకు హాజరైన అశేష జనవాహిని